డిగ్రీలో 52% అమ్మాయిలే

- 2 లక్షల మార్కును దాటిన ఫస్టియర్ అడ్మిషన్లు
- కోర్సుల్లో బీకామ్ టాప్
- ప్రభుత్వ కాలేజీల్లోనే అధికంగా సీట్ల భర్తీ
- ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణకు క్యూ
- దోస్త్ అడ్మిషన్ల వివరాలు వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): ఫలితాలు.. అడ్మిషన్లు ఏదీ తీసుకొన్నా అన్నింటా అమ్మాయిలదే హవా. తాజాగా ఈ వరుసలో డిగ్రీ అడ్మిషన్లు చేరాయి. ఈ ఏడాది డిగ్రీ ఫస్టియర్‌లో 52శాతం అమ్మాయిలు అడ్మిషన్లు పొందారు. ఈ ఏడాది డిగ్రీ ఫస్టియర్‌లో 2,04,674 మంది విద్యార్థులు చేరగా, అమ్మాయిలు 1,08,150, అబ్బాయిలు 96,524 చొప్పున ప్రవేశాలు పొందారు. డిగ్రీ చదివేందుకు ఇప్పుడు పక్క రాష్ట్రాల విద్యార్థులిప్పుడు తెలంగాణకు క్యూ కడుతున్నారు. సరిహద్దులు దాటుకొని మన రాష్ట్రంలోనే ప్రవేశాలు పొందుతున్నారు. ఇలా ఈ ఏడాది ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు మన రాష్ట్రంలో డిగ్రీ ఫస్టియర్‌లో ప్రవేశాలు పొందారు. యాజమాన్యాల వారీగా సీట్ల భర్తీని పరిశీలిస్తే.. ప్రభుత్వ కాలేజీల్లోనే అధికంగా సీట్లు భర్తీ అయ్యాయి. ఇటీవలే డిగ్రీ ఫస్టియర్ అడ్మిషన్ల ప్రక్రియ ముగియగా, ఆయా వివరాలను ఉన్నత విద్యామండలి (వైర్మన్) ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శుక్రవారం విడుదల చేశారు. ఆయా వివరాలిలా ఉన్నాయి.

- ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లు 2లక్షల మార్కును దాటాయి. ఇక ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 50వేలకు పైగా అడ్మిషన్లు నమోదుకావడం విశేషం.
- బీకాం కోర్సులో అత్యధికంగా 85,153 అడ్మిషన్లు రాగా, ఆ తర్వాత బీఎస్సీ లైఫ్‌సైన్సెస్‌లో 43,180 మంది విద్యార్థులు చేరారు.
- బీఏ కోర్సుల్లో 29,752, బీబీఏ కోర్సులో 15,160, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ కోర్సుల్లో 25,937మంది విద్యార్థులు చేరారు.
- ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన స్కిల్ సెక్టార్ కోర్సుల్లో 1,398 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందగా, బీటెక్‌తో సమానమైన బీఎస్సీ – ఆనర్స్ (కంప్యూటర్‌సైన్స్) కోర్సులో 889 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు.

కాలేజీల వారీగా అడ్మిషన్లు (ఇన్‌టేక్‌తో పోల్చితే)

యాజమాన్యం	కాలేజీల సంఖ్య	ఇన్‌టేక్	అడ్మిషన్లు (శాతం)
ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు	155	87,112	53,886 (61.86)
ప్రైవేట్ కాలేజీలు	831	2,80,683	1,41,772 (50.50)
గురుకులాలు	78	21,254	9,016 (42.42)

టూరిజం ఎండీ మనోహర్ సస్పెన్షన్

- ఎండీ ఓఎస్డీ సత్యనారాయణ విధుల నుంచి తొలగింపు
- కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ బోయినపల్లి మనోహర్ రావును సస్పెండ్ చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు ఓఎస్డీగా పనిచేస్తున్న వై సత్యనారాయణను విధుల నుంచి తొలగించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో వీ శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి వీరు తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లడంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల సంఘం వీరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకొన్నది. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ప్రోటోకాల్ పాటించాల్సిన అవసరం లేదని పేర్కొన్నది.

ఫిర్యాదు చేసిన వెంటనే కోర్టుకు వస్తే ఎలా?

- ఎన్ఎస్‌యూఐ నేత బల్మూరిపై హైకోర్టు ఆగ్రహం
- కేసీఆర్‌పై పిటిషన్ ఉపసంహరణ

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగాలు వారి పరువుకు నష్టం కలిగించేలా ఉన్నాయంటూ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకటనర్సింగరావు పిటిషన్ దాఖలు చేయడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సీఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 3న ఎన్నికల అధికారికి వినతిపత్రం ఇచ్చిన వెంటనే కోర్టులో పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని ప్రశ్నించింది. వినతిపత్రం సమర్పించాక ఈసీ అధికారులకు కొంత సమయం ఇవ్వాలి కదా? అని నిలదీసింది. అక్టోబర్ 30న బాన్సువాడ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్ కాంగ్రెస్ నేతలను అవమానించేలా, రెచ్చగొట్టేలా మాట్లాడారని, దీనిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని బల్మూరి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఫిర్యాదు పరిశీలన కోసం ఎన్నికల అధికారులకు గడువు ఇవ్వకుండా ఈ నెల 30లోగానే చర్యలు చేపట్టాలన్న ఆత్రుత ఎందుకని పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. అధికారులకు కొంత గడువు ఇచ్చాక స్పందన లేకపోతే కోర్టుకు రావడంలో తప్పు లేదని, అలా కాకుండా అపరిపక్వ దశలోనే పిటిషన్ వేశారని పేర్కొన్నది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతి ఇవ్వాలని పిటిషనర్ కోరడంతో అందుకు హైకోర్టు అనుమతిచ్చింది.

అడవుల పునరుద్ధరణలో మారుత్ జోరు

- డ్రోన్ల సాయంతో విత్తన బంతుల పంపిణీ
- 1,400 జిల్లాల్లో రెండో విడత కార్యక్రమం

విత్తన బంతులను చల్లేందుకు మారుత్ డ్రోన్ స్టార్టప్ రూపొందించిన సీడ్ కాప్టర్

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): దేశంలో అడవుల పునరుద్ధరణకు నడుం బిగించిన హైదరాబాద్ స్టార్టప్ కంపెనీ జోరుగా ముందుకు సాగుతున్నది. అందులో భాగంగా సీడ్ కాప్టర్ల (డ్రోన్ల) ద్వారా అడవుల్లో విత్తన బంతుల (సీడ్ బాల్స్)ను చల్లే రెండో విడత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే తెలంగాణ సహా 7 రాష్ట్రాల్లోని అటవీ ప్రాంతాల్లో 'హరాభరా' పేరుతో డ్రోన్ల ద్వారా సీడ్ బాల్స్ చల్లే కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టామని, దీన్ని పరిశీలించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద ఇతర రాష్ట్రాల్లోని అటవీ ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా విత్తన బంతులను చల్లేందుకు అనుమతిచ్చిందని మారుత్ డ్రోన్స్ స్టార్టప్ వ్యవస్థాపకుడు ప్రేమ్ వివరించారు. అంతరించిపోతున్న అటవీ సంపదను పెంపొందించేందుకు అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని, వివిధ కార్పొరేట్ కంపెనీలతో కలిసి దేశవ్యాప్తంగా 1,400 జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో సీడ్ కాప్టర్ల ద్వారా విత్తన బంతులను చల్లనున్నామని తెలిపారు. సీడ్ బాల్స్ తయారీ బాధ్యతలను సహాయ సహాయక సంఘాలకు అప్పగించామని, తద్వారా వేల మంది మహిళలకు ఉపాధి లభిస్తున్నదని చెప్పారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అఫిడవిట్‌పై పిటిషన్ డిస్మిస్

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల అఫిడవిట్‌పై దాఖలు చేసిన పిటిషన్‌ను ఆ నియోజకవర్గ ఓటరు రాఘవేంద్రరాజు ఉపసహరించుకున్నారు. అందుకు హైకోర్టు అనుమతిస్తూనే ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. నామినేషన్ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ సమర్పించిన అఫిడవిట్‌లో వాస్తవాలు వెల్లడించలేదన్న తన ఫిర్యాదుపై చర్యలు తీసుకునేలా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆదేశాలు ఇవ్వాలని రాఘవేంద్రరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఎన్నికల సంఘం తరపు సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదిస్తూ.. ఆ ఫిర్యాదుపై ఈ నెల 13న ఎన్నికల అధికారి చేపట్టిన చర్యల నివేదికను హైకోర్టుకు అందజేశారు. దీనిపై పిటిషనర్ తరపు న్యాయవాది స్పందిస్తూ.. రిటర్నింగ్ అధికారి ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేసేందుకు అవకాశం ఇవ్వాలని, తన పిటిషన్‌ను ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని కోరారు.

పిల్‌గా ఇఫ్లూ పోలీసుల కేసు

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ తార్నాకలోని ఇఫ్లూ (ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ) ఆవరణ నుంచి పోలీసులను ఉపసంహరించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రజాహిత వ్యాజ్యంగా పరిగణించడంపై నిర్ణయం తీసుకునేలా చీఫ్ జస్టిస్‌కు నివేదించాలని హైకోర్టు సూచించింది. ఈ మేరకు జస్టిస్ సూరేపల్లి నంద శుక్రవారం హైకోర్టు రిజిస్ట్రీకి ఉత్తర్వులు జారీ చేశారు.

ఇంజినీరింగ్ కాలేజీలకు మూడేండ్లకొకసారి అనుమతులు

- అధికారికంగా వెల్లడించిన ఏఐసీటీఈ
- 2024-27 అప్రూవల్ హ్యాండ్‌బుక్ విడుదల

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్ కాలేజీలకు అనుమతుల విషయంలో అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) కీలక నిర్ణయం తీసుకొన్నది. ఇక నుంచి మూడేండ్లకొకమారు కాలేజీలకు అనుమతులివ్వాలని నిర్ణయించింది. ఇప్పటివరకు వార్షిక ప్రాతిపదికన కాలేజీలకు అనుమతులు మంజూరుచేయగా, ఈ విధానాన్ని ఏఐసీటీఈ ఉపసంహరించింది. 2024 -27 విద్యాసంవత్సరానికి ఇంజినీరింగ్ కాలేజీల అప్రూవల్ హ్యాండ్‌బుక్‌ను ఏఐసీటీఈ శుక్రవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏఐసీటీఈ వైస్‌చైర్మన్ అభయ్ జెరె వర్చువల్‌గా మాట్లాడుతూ.. 2024 విద్యాసంవత్సరం నుంచి మూడేండ్లకొకసారి కాలేజీలకు అనుమతులివ్వనున్నామని వెల్లడించారు. బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బీసీఏ), బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బీబీఏ) కోర్సులు అందించే కాలేజీలు ఏఐసీటీఈ నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని సూచించారు. ఇక యూజీ ఇంజినీరింగ్, టెక్నాలజీ ప్రోగ్రాముల్లో ఫ్యాకల్టీ, స్టూడెంట్ రేషియోను 1: 15 నుంచి 1 : 20కి పెంచినట్టు వివరించారు.

ఎస్‌బీఐలో 8,283 జేఏ పోస్టులు

డిసెంబర్ 7వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ) : స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఎస్‌బీఐ).. దేశవ్యాప్తంగా 8,283 ఉద్యోగాల నియామక ప్రకటన వెలువరించింది. జూనియర్ అసోసియేట్ (క్లరికల్ క్యాడర్) పోస్టుల భర్తీకి డిసెంబర్ 7లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. హైదరాబాద్ సర్కిల్‌లో 525 ఖాళీలు ఉన్నాయని తెలిపింది. ఈ పోస్టులకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైనవారు లేదా ప్రస్తుతం డిగ్రీ ఫైనలియర్ లేదా ఫైనల్ సెమిస్టర్ పరీక్షలు రాయనున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నది. అభ్యర్థులు 20 నుంచి 28 ఏండ్ల వయసు ఉండాలని సూచించింది. ఆన్‌లైన్‌లో నిర్వహించే ప్రిలిమ్స్, మెయిన్స్ ద్వారా అభ్యర్థుల ఎంపిక చేస్తారని వివరించింది. వివరాలకు https://sbi.co.in /web/careers/current-openings సంప్రదించాలని కోరింది.

ఎన్టీఆర్ ట్రస్ట్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తులు

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ) : ఎన్టీఆర్ ట్రస్ట్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు నవంబర్ 18 నుంచి డిసెంబర్ 15 వరకు www.ntrcollegeforwomen.education వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థినులు ఇందుకు అర్హులని వెల్లడించారు. ఈ స్కాలర్‌షిప్ టెస్ట్ డిసెంబర్ 17న నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరీక్షల్లో అర్హత సాధించిన మొదటి 25 మంది బాలికలకు ఎన్టీఆర్ విద్యా సంస్థల ద్వారా ఉపకారవేతనం అందజేస్తామని వెల్లడించారు. మొదటి 10 ర్యాంకులు పొందిన బాలికలకు నెలకు రూ.5వేల చొప్పున, తర్వాత 15 ర్యాంకులు పొందిన బాలికలకు నెలకు రూ.3వేలు చొప్పున ఇంటర్ పూర్తి చేసే వరకు ఇస్తామని వివరించారు.

టీచర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- ప్రభుత్వానికి ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ) : ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. జీపీఎఫ్, టీఎస్ జీఎల్ఐ, సరెండర్ లీవు, మెడికల్ బిల్లులు, పెండింగ్ డీఏ, పీఆర్సీ బకాయిలను వెంటనే ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తిచేశారు. శుక్రవారం హైదరాబాద్ నారాయణగూడలోని పీఆర్టీయూ టీఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఏకైక సంఘం పీఆర్టీయూ టీఎస్ అని పేర్కొన్నారు. తొలి పీఆర్సీలో 30 శాతం ఫిట్‌మెంట్ సాధించామని, రెండో పీఆర్సీలోనూ మంచి ఫిట్‌మెంట్ తెచ్చుకొంటామని ధీమా వ్యక్తం చేశారు. కోర్టు అడ్డంకులను అధిగమించి టీచర్ల బదిలీలు, పదోన్నతులు కొనసాగించడమే కాకుండా, సర్వీస్ రూల్స్‌ను కూడా సాధిస్తామని చెప్పారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీలు పూల రవీందర్, బీ మోహన్‌రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి, తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి, చిత్తలూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం.46/2023
తేది: 17-11-2023
స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
PUB/1261

దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాల్సిందిగా కోరబడుతున్నారు. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును. మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in**లో లభించే విధంగా వయా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

టెండర్ నం.	సంక్షిప్త వివరణ
60.23.5680	ట్రాక్ యంత్రాల కోసం బేరింగ్స్, బుష్ మొదలైన వాటి సేకరణ
60.23.7256	ట్రాక్ యంత్రాల కోసం వివిధ రకాల బేరింగుల సేకరణ
60.23.5307A	రేడియేటర్, కంప్రెసర్, ఎయిర్ క్లీనర్ యొక్క సేకరణ టేక్ యంత్రాల ఉపయోగం
60.23.5458	PSC స్లీపర్స్ RDSO Drg.No. T-4865 తయారీ, సరఫరా
60.23.6458A	కాంబినేషన్ ఫిష్ ప్లేట్ T-696-699
30.23.1202	పీస్ బోల్స్టర్ సస్పెన్షన్ వేరింగ్
30.23.1192	బోల్స్టర్ సస్పెన్షన్ కొరకు హ్యాంగర్ బ్రాక్
38.23.3586	లైనర్స్‌తో క్యాస్ట్ స్టీల్ బోల్స్టర్
33.23.1552B	LHB కోచ్‌ల WSP సిస్టమ్ కొరకు Ftrtipl పార్ట్ నం.1/600009Aకు N-1 బోర్డ్
60.23.9164	స్ట్రెచర్ బార్‌ల కోసం రన్నింగ్ కాంట్రాక్ట్ RDSO Drg.No. T-4764 to T-4771
30.23.1106	యాక్సిల్ బాక్స్ కొరకు రియర్ కవర్
30.23.1020B	బఫర్ రీకాయిల్ స్ప్రింగ్
30.23.3425	కాలర్ ఫిష్ మెషీన్లు
60.23.9162	వెల్డబుల్ CMS క్రాసింగ్‌టు RDSO T-6441 & 6412
45.23.1386	70 AH, 110v VRLA మెయిన్‌టెనెన్స్ ఫ్రీ బ్యాటరీ

గమనిక: టెండరు తెరచు గడువు తేదీలు: 05-12-2023న క్ర.సం.01 & 02, 06-12-2023న క్ర.సం.03 నుండి 06 07-12-2023న క్ర.సం. 07 నుండి 09, 08-12-2023న క్ర.సం. 10, 11-12-2023న క్ర.సం.11 నుండి 14, 18-12-2023న క్ర.సం.15.

సవరణ

1) టెండరు ప్రకటన నం. 45/2023 తేది: 10-11-2023 టెండరు నం. 56.23.5358 గడువు తేది:13-12-2023. సంక్షిప్త వివరణ. SMPS (మేజర్) IPS యొక్క సరఫరా, స్థాపన, పనిచేయించుట. ప్రస్తుతం ఉన్న వాటికి బదులుగా గడువు తేదీని 13-11-2023గా చదువు కోవలెను.

పైన తెలిపిన టెండర్లతోపాటు రూ. 25 **లక్షల** కంటే తక్కువ విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ దర్శించగలరు.

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, సికింద్రాబాద్

T. నోటీసు నం. 04/Dy.CSTE/CN/GTL/2023, తేది: 07-11-2023
PUB/1262

దిగువ పని కొరకు 01-12-2023న 10.30 గంటల వరకు భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్‌వారు సమర్థ ప్రాధికారి ఆమోదంతో ఇ-టెండరు (ఓపెన్) కోరుతున్నారు.

టెండరు నం.: G-SG-CN-KEF-PNM-6-2023 **పని పేరు:** (1) కృష్ణమ్మకొండ (KEF) స్టేషన్, KEF-PNM IB, పాణ్యం (PNM) స్టేషన్, PNM-NDL IB మరియు ఒక మిడ్ సెక్షన్ LC No. 181 వద్ద 25KV RE సూట్‌కు హాట్ స్టాండ్‌బై ఆర్కిటెక్చర్ మరియు MCLS అవుట్‌డోర్ సిగ్నలింగ్ పనులతో సెంట్రలైజ్డ్ ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయుట (2) GTL-GNT సెక్షన్ల మధ్య ట్రాక్ డబ్లింగ్‌కు సంబంధించి ద.మ. రైల్వేలోని గుంతకల్ డివిజన్‌లో బుగ్గనపల్లి సిమెంట్ నగర్ (BEY కలుపుకుని)-నంద్యాల (NDL కలుపుకుని) సెక్షన్లు (33Kms) మధ్య ట్రెంచింగ్, HDPE డక్ట్ & అక్వాడ్ కేబుల్ వేయుట, OFC బ్లోయింగ్, స్ప్లిసింగ్ & టెర్మినేషన్, 6స్క్వాడ్ కేబుల్ జాయింటింగ్ మరియు టెర్మినేషన్, ఇండోర్ టెలికాం ఎక్విప్‌మెంట్స్ స్థాపనల పనులు. **పని అంచనా విలువ:** రూ. 12,20,88,716.35, **బయానా:** రూ. 7,60,500.00, **పని పూర్తి చేయు కాలం:** 12 (పన్నెండు) నెలలు.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in కు లాగిన్ కండి.
2) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, (కన్‌స్ట్రక్షన్), గుంతకల్

టెండరు ప్రకటన నం. G/E.29/Tr./టెండరు ప్రకటన/17/2023-24
తేది: 16.11.2023
PUB/1263

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండరు నం. GTL-TRD-29-eTN-30-2023-24
పని పేరు: గుంతకల్ డివిజన్- ఇంజినీరింగ్ టాక్ పనులకు సంబంధించి OHE మోడిఫికేషన్స్,
సుమారు విలువ: రూ. 86,69,142/-,
బయానా: రూ. 1,73,400/-
ముగింపు తేది మరియు సమయం: 08.12.2023న 15.00 గం.
గమనిక: 1. టెండరు డాక్యుమెంట్‌ను ఉచితంగా టెండరుదారులు **www.ireps.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు **http://www.ireps.gov.in**కు లాగిన్ కాగలరు. ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్, గుంతకల్

ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం.7
తేది: 16.11.2023
PUB/1264

దిగువ పని కొరకు 08.12.2023న 15.00 గంటలు మరియు ప్రతీ దానికీ ఎదురుగా తెలిపిన తేదీ వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం. 01: టెండరు నం: E-07-CPOH-RYP-2023, **పనిపేరు:** CPOH/రాయనపాడు - CSM/DUOMAT, UNIMAT 2S/3S, UNIMAT-4S, CSM-3X/HOT-3X మరియు MPT(MFI-Unimat] మెషీన్స్ (SCR) యొక్క ట్యాంపింగ్ యూనిట్ల రీకండిషనింగ్/ఓవర్ హాలింగ్. **టెండరు విలువ:** రూ. 14,40,01,389.50, **బయానా:** రూ. 8,70,000.00, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **ముగింపు తేది:** 08.12.2023

కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందుగా వెబ్‌సైట్: **www.ireps.gov.in** దర్శించవల్సిందిగా సూచించబడుతున్నారు.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/CPOH/రాయనపాడు
A1738

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

TELANGANA STATE POWER GENERATION CORPORATION LIMITED
VIDYUT SOUDHA :: HYDERABAD - 500 082

T.No.e-24/CEG/SEG-III/E8A17/BTPS/IAR/TSGENCO/2023-24
BTPS - Providing of Insurance coverage to the Plant Assets of BTPS (4x270MW) under Industrial All Risk (IAR) Policy including Insurance Coverage for standalone Public Liability and Terrorism risk for a period from 09.01.2024 @ 00:00 Hrs to 08.01.2025 @ 24:00 Hrs. Value of the works: ₹.4,43,86,635/-. Scheduled Open & Closing **Date: 13.11.2023 at 18:00 Hrs & 28.11.2023 at 10:30 Hrs**

T.No.e-14/CE/Civil/Thermal/TSGENCO/2023-24
YTPS - Supply of HDPE sheet of 1000 micron thick for lining to Ash Pond of (5x800MW) Yadadri Thermal Power Station, Dameracherla (Mdl), Nalagonda Dist. Value of the works: ₹.21,80,510/-. Scheduled Open & Closing Date: **04.11.2023 at 17:00 Hrs & 20.11.2023 at 16:30 Hrs**

T.No.e-204/CE/O&M/KTPS-VII/CHP/MM/TSGENCO/2023-24
KTPS-VII Stage - Procurement of Spares for Apron Feeder Chain for Kothagudem Thermal Power Station Stage-VII, Paloncha, Bhadradri Kothagudem Dist. Value of the works: ₹.21,32,603/-. Scheduled Open & Closing Date: **02.11.2023 at 16:30 Hrs & 24.11.2023 at 15:30 Hrs.**

T.No.e-166/CE/O&M/KTPS-V&VI/SE(A&P)/BM/TSGENCO/2023-24
KTPS-V & VI Stages - Procurement of MS Angles and MS Channels for Kothagudem Thermal Power Station-V & VI Stages, Paloncha, Bhadradri Kothagudem Dist. Fixing up of Agency - Value of the works: ₹.19,92,440/-. Scheduled Open & Closing Date: **09.11.2023 at 19:00 Hrs & 22.11.2023** at 15:30 Hrs.

For further Details: " www.tsgenco.co.in, https://tender.telangana.gov.in

PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.35,4.15,6.45
AMB ఎఎంబి - గచ్చిబౌలి 11.00,10.40
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.45
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.25,7.40PM
ASIAN సినీప్లానెట్ - కొంపల్లి 1.35PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.40PM
ASIAN ఏషియన్ రాధిక - కాప్రా 4.50PM
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.45,8.00
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 7.45PM
PVR సెంట్రల్ -పంజాగుట్ట 1.50PM
PVR ఐనాక్స్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 8.20PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.30,8.20
PVR గలేరియా - పంజాగుట్ట 4.55PM
PVR ప్రిస్టిజ్ మాల్ - గచ్చిబౌలి 4.50PM
PVR ఏట్రియం - గచ్చిబౌలి 7.35PM
PVR యస్2 - మల్లాపూర్ 7.50PM
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్ 10.00,8.20PM
PVR పీవిఆర్ - మూసారంబాగ్ 10.30,8.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.40PM
మీరజ్ - బిల్‌సుఖ్‌నగర్ 7.50PM
మీరజ్ - ఐడిపిఎల్ 7.50PM
మీరజ్ - చందానగర్ 7.50PM
ఎఎఎ - అమీర్‌పేట్ 4.35PM
Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి 10.45PM
CCPL - మల్